


# నవభూమి

## జిల్లా అనుబంధం

12 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


# నిబంధనల ప్రకారం పక్కాగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- హ్యాండ్ బుక్‌పై ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి
- సజావుగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు
- శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి11:** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు -2025 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటర్ల జాబితా ప్రచురణ, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల నామినేషన్లు నమోదు, నామినేషన్ల స్క్రూటినీ, నామినేషన్ల తిరస్కరణకు గల కారణాలు నమోదు, వ్యాలీడ్ నామినేషన్ అభ్యర్థుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ పరిశీలన, పోటీలో ఉన్న అభ్యర్థులకు సీరియల్ నెంబర్ ప్రకారం సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ వంటి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన సంపూర్ణ బాధ్యత రిటర్నింగ్ అధికారులపై ఉంటుందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని తెలిపారు. మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఫారంను యధావిధిగా ఎటువంటి మార్పులు లేకుండా స్టేజి 1 రిటర్నింగ్ అధికారి జారీ చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ కార్యాలయాలు గుర్తించాలని, అక్కడ చుట్టు పక్కల నిర్దేశించిన పరిధిలో ఎటువంటి రాజకీయ ర్యాలీలు జరగడానికి వీలు లేదని, నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన తూ.చా. తప్పకుండా పాటించాలని అన్నారు. నామినేషన్ గదిలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరు ప్రతిపాదితులను మాత్రమే అనుమతించాలని అన్నారు. ప్రతి రోజు మనకు వచ్చిన నామినేషన్ వివరాల జాబితాను ఎప్పటికప్పుడు పంపాలని అన్నారు. 3 రోజుల పాటు వచ్చిన నామినేషన్ లను 4వ రోజు స్క్రూటినీ చేయాలని, అభ్యర్థి వయస్సు, కులం, నామినేషన్ ఫారం పూర్తిగా నింపారా, సంతకాలు ఉన్నాయా, వివరాలు నింపకుండా ఖాళీగా ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని అన్నారు. రిజర్వ్ కేటగిరి సీట్లలో కుల ధృవీకరణ పత్రం చాలా కీలకమని అన్నారు. తిరస్కరించిన నామినేషన్ పై అప్పీల్, నామినేషన్ ఉప సంహరణ గడువు ముగిసిన తరువాత పోటీ అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేయాలని, అనంతరం సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని అన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం నేరమని, దీనికి సంబంధించి సెక్షన్ లతో సహా రిటర్నింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్టేజి -2 రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, పి.ఓ, ఓ.పి.ఓ. లను అవసరమైన మేర ఉన్నారో లేదో పరిశీలించాలని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన అనుమతుల జారీ, ప్రచార నిబంధనలు తెలుపడం వంటివి పరిశీలించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు కూడా తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు, పోలింగ్ నాడు పాటించాల్సిన విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికలు, పోలింగ్ సంబంధించి రిపోర్ట్ లను సకాలంలో పంపేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మనం మొదటిసారి ఎన్నికలు నిర్వహిస్తున్నామనే ఆలోచనతో పని చేయాలని అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడమే మన ప్రథమ కర్తవ్యమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలతో దేశం నిలబడటంలో ఎన్నికలు చాలా కీలకమని, దీనిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సన్నద్ధం చేసుకుని ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయాలని, నోటిఫికేషన్ జారీ చేసిన 3 రోజుల లోపు ప్రతి రోజూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ పేపర్లలో ఖాళీగా ఏమీ ఉంచవద్దని, సంతకాలు పెట్టిన నామినేషన్ పత్రాలను మాత్రమే ఆమోదించాలని అన్నారు. అభ్యర్థి ఎన్ని వార్డులలో నైనా నామినేషన్ దాఖలు చేయవచ్చని, కానీ ఉపసంహరణ గడువు లోపు పోటీ చేసే వార్డు మినహా మిగిలిన వార్డు లలోని నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించిన తర్వాత అభ్యర్థికి స్క్రుటిని తేదీ, సమయంతో కూడిన రిసిప్ట్ అందించాలని, స్క్రుటిని తర్వాత అసంపూర్ణంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్ పత్రాలను తిరస్కరించాలని, నామినేషన్ల తిరస్కారం పై అప్పీల్ చేయవచ్చని, ఈ అప్పీల్స్ ను సంబంధిత అధికారులు ఆరవ రోజు సాయంత్రం 5 గంటల లోపు డిస్పోస్ చేయాలని, 7వ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుందని, 3 గంటల తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధిక లాభం వచ్చేలా వ్యవసాయ సాగు చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పెండింగ్ సన్న రకం బోనస్‌పై నివేదిక సిద్ధం చేయాలి
- బ్యాంకుల వద్ద పెండింగ్ ఉన్న రైతు వివరాల సవరణ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- పంట పొలాలకు 2 మట్టి రోడ్డులను వెంటనే ఏర్పాటు చేస్తాం
- కొత్త స్మశాన వాటిక నిర్మాణానికి గ్రామ తీర్మానం తీయాలి
- ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో రైతులనుకలిసి మాట్లాడిన కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో , ఫిబ్రవరి 11:** ఉన్న భూమి వనరుల నుంచి రైతులు అధిక ఆదాయం సంపాదించేలా వ్యవసాయ సాగు చేయాలని, అధునాతన పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, ఇతర సమస్యలపై రైతుల వెంబటి పంట పొలాల్లో బురదలో చెప్పులు లేకుండా నడుస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 2 లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న లక్ష 34 వేల మంది రైతుల వరకు ఖమ్మం జిల్లాలో రుణమాఫీ జరిగిందని, ఆధార్ కార్డు వివరాల నమోదు, బ్యాంకు సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ అందలేదని, సంబంధిత రైతుల జాబితా ప్రభుత్వానికి పంపామని అన్నారు. జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి బోనస్ క్రింద దాదాపు 140 కోట్లు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం పెండింగ్ బోనస్ వివరాలను రైతుల వారిగా ట్రాక్ చేయాలని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదిస్తూ త్వరలో రైతులకు పెండింగ్ బోనస్ చెల్లిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం లేదని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అవకాశం వస్తే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదయిందని తెలుపగా, ఎంజాయ్మెంట్ సర్వే చేసి సమస్య పరిష్కారానికి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల బ్యాంకు వివరాలు సరిగ్గా నమోదు కాలేదని పంపినప్పటికి బ్యాంకులలో పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే సంబంధిత రైతుల వివరాలను సవరించి దరఖాస్తులను బ్యాంకు మేనేజర్ లు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసే రైతు రుణ మాఫీ, సన్న రకం ధాన్యం బోనస్, రైతు సంక్షేమ పథకాల డబ్బులు ఎట్టి పరిస్థితుల్లో ఇతర రుణాల క్రింద జమ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామంలో 3 వేల జనాభాకు ఒకే స్మశాన వాటిక ఉందని, మరో స్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపాలని, తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి పంటలు సాగు చేస్తున్నారు, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారుల తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాల దిగుబడి వచ్చే విధంగా చూడాలని, పాలల్లో కొవ్వు శాతం అధికంగా వచ్చేలా పశువులకు మేత వేయాలని కలెక్టర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే విధంగా రెండు మట్టి రోడ్లను వేస్తామని, తర్వాత డాంబర్ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏ.ఓ., ఏ.ఈ.ఓ. లు, రెవిన్యూ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు

# టేకులపల్లిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సభ్యత్వ నమోదు







**టేకులపల్లి ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యాపితంగా కొనసాగుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. నమోదు కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనియన్ అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, నాయకులు దుద్దుకూరి రామారావు సభ్యత్వ నమోదు పుస్తకాలను టేకులపల్లి విలేకరులకు అందజేశారు. అనంతరం స్థానిక సీనియర్ విలేకరులు ధర్మపురి శ్రీనివాసాచారి, ఎండి పాషాల సభ్యత్వం నమోదు చేసి రసీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి విలేకరులు అర్వ పాపారావు, తాటోజు సందీప్ కుమార్, చిర్రా సతీష్, కదుదుల రాము, వినోద్, సుధాకర్ పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి దేవాలయంలో చండీ హోమం



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో బుధవారం పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హోమం జరిపించనున్నారు. ఈ చండీ హోమంలో జరిపించుకునే భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య అష్టైశ్వర్యములు అలుగుతాయని అన్నారు. ఆర్థిక బాధలు తొలగి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని, వేదాలు చెబుతున్నాయని అన్నారు. చండీ హోమంలో పాల్గొనే భక్తులు ముందుగా కాని అదే రోజు గాని రూ2516 చెల్లించి టికెట్ పొందాలని, మీ గోత్రనామ ము లు నమోదు చేసుకోవాలని అన్నారు. చండీ హోమంలో పాల్గొన్న దంపతుల కు శేష వస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేయనైనది. ప్రత్యేకంగా పాల్గొనే అవకాశం లేని వారి పేర సంకల్పం చేసి హోమం నిర్వహించబడును. హోమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 6303408458 ల వారిని సంప్రదించగలరని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు

# మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్లో వైద్య శిబిరం





**టేకులపల్లి ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లిలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య బృందం మంగళవారం వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించారు. అనంతరం పిల్లలకు క్షయ కుష్టు వ్యాధులపై చర్మవ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకరమని అన్నారు. ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విధిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా శుభ్రంగా నోటిని బ్రష్ చేసుకోవాలని, అలాగే రెండు పూటలా స్నానం చేయాలని, వదులుగా ఉన్న బట్టలు ధరించాలని, తడి బట్టలు ఉపయోగించరాదని, పరిశుభ్రత లోపించడం వల్ల చర్మ సంబంధిత అంటు వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి చాలా త్వరగా వ్యాపిస్తాయని తెలిపారు. తద్వారా నిద్రలేమితో చదువుల్లో ఆటల్లో వెనుకబడే అవకాశం ఉంటుంది కాబట్టి చక్కటి పరిశుభ్రమైన అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చర్మ సంబంధితమైన వ్యాధులు ఉన్న పిల్లల బట్టలు డెటాల్ లో ఉతికి బాగా ఎండకు ఎండిన తర్వాతనే ఉపయోగించాలని ఒకరు వాడిన బెడ్ షీట్స్ టవల్స్ బట్టలు ఎట్టి పరిస్థితుల్లో మరొకరు వాడరాదని పిల్లలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్, స్టాఫ్ నర్స్ రేష్మ, వైద్య సిబ్బంది సులోచన, చంద్రకళ, మజహరి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

■ తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి



**గుండాల ఫిబ్రవరి 11 నవభూమి:** ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమీకృత గిర్జనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) లకు నిధులు కేటాయించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆదివాసీ నాయకులు ధ్వజమెత్తారు. ఆదివాసీ గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటిడిఏ లను పునరుద్ధరణ చేస్తామని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచి పోతున్నా కేవలం పేపర్ ప్రకటనల ద్వారానే ఆదివాసీ గిరిజనులను ఊరించడం సమంజసం కాదని తుడుందెబ్బ పేర్కొంటుంది. తెలంగాణ రాష్ట్రములోని గత బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం 10 ఏళ్లుగా షెడ్యూల్ ఏరియా చట్టాలను అమలు చేయక పోగా, ఉల్లంఘనకు పాల్పడి ఏజెన్సీ ప్రాంతంలోని విలువైన సహజ వనరులను ఇక్కడి ప్రజల భాగస్వామ్యం లేకుండానే అప్పటి ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ప్రజా ప్రతినిధులుగా కొనసాగిన వారు దోపిడీ చేశారని, అదే కాకుండా ఐటీడీఏ లకు ఎలాంటి నిధులు కేటాయింపు చేయకుండా ఐటీడీఏ కార్యాలయాలను అస్తవ్యస్తం చేసి పూర్తిగా నిర్వీర్యం చేసి ఆదివాసీ గిరిజన ప్రజలను మోసం చేసి ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా అభివృద్ధి కి దూరం చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉంటామంటూనే ఐటీడీఏ లకు ఇప్పటికి ఏ మాత్రం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని, గత ప్రభుత్వం మాదిరిగానే వనరుల దోపిడీకి పూనుకుంటూ ఆదివాసీల హక్కులను, కాల రాస్తుందని చట్ట విరుద్ధంగా వనరుల దోపిడీ చేసే విధానంను తక్షణమే మానుకోవాలని, ఆదివాసీ గిరిజనుల భాగస్వామ్యంతో మాత్రమే ఏమి చేసిన అవకాశం ఉంటుందని, షెడ్యూల్ ఏరియా చట్టాలు చెబుతున్నా అవి ఏవి తమకు పట్టవన్న చందంగా వనరుల తరలింపు జరుపుతున్నారని, ఇక నైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల భారత రాజ్యాంగ హక్కులు,చట్టాలను అమలు లో ఉన్న ప్రాంతంలో ఆకృత్యాలకు పూనుకోవద్దని ఐటీడీఏ లను ప్రక్షాళన చేసి ఆ కార్యాలయాలలో చిత్తశుద్ధితో పనిచేసే అధికారులను నియమించి నిధులను కేటాయించి ఆదివాసీ గిరిజనులకు సంక్షేమ ఫలాలను అందించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ సిద్దబోయిన సంజీవ్, జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, అలెం జంపయ్య, ఈక విజయ్ కుమార్, వజ్జ రవి, సిద్దబోయిన లక్ష్మి నారాయణ లు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను విడనాడాలి

■ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి, కొల్లు నాగేశ్వరరావు






**కొత్తగూడెం ఫిబ్రవరి 11 నవభూమి జిల్లా బ్యూరో:** జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలోని జ్యోతిరావు పూలే మైనారిటీ గురుకుల పాఠశాలలో డార్విన్ పరిణామ క్రమం ప్రచారంలో భాగంగా 150 మంది విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ప్రత్యేక ఆహ్వానితులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ మూఢనమ్మకాలు విడనాడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కస్తూరి మాట్లాడుతూ రంగు రాళ్ళు, విభూది, చేతబడులతో కొందరు మోసగాళ్ళు ప్రజలను మూఢ నమ్మకాలకు గురిచేసి మోసం చేస్తున్నారని, అలాంటి మోసాలకు గురి కావద్దని వివరించారు. డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ క్రమంలో మానవులు, జంతువులు మార్పు చెందుటకు కొన్ని కోట్ల సంవత్సరాలు పట్టిందని పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపాలు మాజిక్ ప్రదర్శన చేసి విద్యార్థులను అలరించారు. చివరగా పాఠశాల ఉపాధ్యాయులతో డార్విన్ జీవ పరిణామ క్రమ ప్రచారోద్యమ గోడ పత్రికను ఆవిష్కరించి వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు.

# ఎంజెపిఎస్ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**అశ్వారావుపేట టౌన్ ఫిబ్రవరి 11 నవభూమి:** అశ్వారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అశ్వారావుపేట లోఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో వైద్యాధికారి రాందాస్ నాయక్ తన సిబ్బంది తో వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం ఇరవై మంది విద్యార్థులకు వివిధ రుగ్మతలకు చికిత్సలు చేసి, ఉచితంగా మందులు ఇచ్చారు. జ్వరం ఉన్న ఐదుగురు విద్యార్థులకు మలేరియా, టెస్ట్ నిర్వహించారు. అందరికీ నెగెటివ్ ఫలితాలు వచ్చాయి. జ్వరం తో ఉన్న వారికి రాడికల్ చికిత్సలు చేసారు ఎవరికీ మలేరియా లేదు అని ఫలితాలు వచ్చాయి. ఎండాకాలంలో ఎక్కువగా నీరు తాగాలని, ఎక్కువ సమయం ఎండలో ఉండరాదని, దానివల్ల డీ హైడ్రేషన్ అవుతుందని, ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇక్కడ ఎక్కువగా గొంతు సంబంధిత నొప్పి కేసులు ఉన్నై అని, దీనికి కారణం సరిగా గొంతు శుభ్రం చేసుకోవడం లేదని ఉదయం బ్రష్ చేసుకున్న అనంతరం, బాగా దగ్గి ఉమ్మి వేయాలి అనిసూచించారు. విద్యార్డులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం వస్తె వెంటనే ఆశాను కానీ, హెల్త్ అసిస్టెంట్ ను కానీ, ఎ.ఎన్ ఎం ను కానీ సంప్రదించి, తగు సలహా పొందాలని వైద్యుడు పలు సూచనలు సూచించారు. ఈ వైద్య శిబిరం లో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఏ ఎన్ ఎం సుజాత, స్టాఫ్ నర్సు పావని, పాఠశాల ప్రిన్సిపాల్, ఆశా పావని పాల్గొన్నారు.

# మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

## మిర్చి రైతును ఆదుకోకుంటే ఆందోళన

## రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 11:** మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మిర్చి ధరను స్థిరీకరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ధరలను స్థిరీకరించకపోవడం వల్లే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి ధరలు పతనమై రైతులు తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు రోజు రోజుకు తగ్గుముఖం పడుతున్నాయని తద్వారా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు రైతు వద్ద ఉన్నప్పుడు ఒక ధర రైతు చేయి దాటగానే వ్యవసాయ ఉత్పత్తులకు ఎలా రెక్కలు వస్తున్నాయని హేమంతరావు ప్రశ్నించారు. రైతు వద్ద ఉన్నప్పుడు లేని ధర రైతు చేయి మారగానే ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. మిర్చి ధరకు సంబంధించి తక్షణం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, రైతులను విస్మరిస్తే పతనం తప్పదని హేమంతరావు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి ధర కోసం త్వరలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా హేమంతరావు తెలిపారు.

# సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:**-సంగారెడ్డి బి ఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 32 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కి తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి స్టేడియం కు సంబంధించిన ప్రతిపాదనలు అందచేయడం జరిగింది. అందులో ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ,కబ్బడ్డి,షటిల్, చెస్,హ్యాండ్ బాల్,వాలీ బాల్, జిమ్,మరియు ఔట్ డోర్ లో సింథటిక్ 800 మీటర్స్ రన్నింగ్ ట్రాక్,ఫుట్ బాల్,హాకీ,ఖో ఖో,బాక్స్ క్రికెట్ అన్ని క్రీడలను అభివృద్ధి చేయుటకు గాను సుమారు 32 కోట్ల రూపాయల ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్ కంది మండల తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ నెట్ వినియోగంపై పూర్తి అవగాహన కల్గివుండాలి

■ **జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ**











**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఫిబ్రవరి11 :** ఇంటర్ నెట్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గివుండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ అన్నారు. సోమవారం సురక్షిత ఇంటర్ నెట్ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందికి ఇంటర్ నెట్ వినియోగంపై చేపట్టిన వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పాల్గొన్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ, ఐసియా ప్రాజెక్ట్ ద్వారా, యన్ఐసి, సీడాక్ కేంద్ర సంస్థల సహకారంతో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాల్లో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై వర్క్ షాప్ నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో యన్ఐసి జిల్లా కేంద్రం అద్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి తెలిపారు. వర్క్ షాప్ లో భాగంగా యన్ఐసి అధికారులు డి.ఐ.ఓ. రాంప్రసాద్, డి.ఐ.ఏ. భిక్షు సురక్షిత ఇంటర్ నెట్ వినియోగం, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురక్షిత ఇంటర్ నెట్ వినియోగంపై రూపొందించిన బ్రోచర్ ను జిల్లా రెవెన్యూ అధికారిణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుంది

■ **వినాయకపురం ఆసుపత్రి వైద్యాధికారి రాందాస్ నాయక్**





**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 11 నవభూమి:** క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని వినాయక పురం ఆసుపత్రి వైద్యాధికారి రాందాస్ నాయక్ అన్నారు. ప్రజలకు నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిపై పెటమాలపల్లి, కోనేటి బజార్, అమ్మా సేవా సదన్ లో ప్రజలకు అవగాహన, అనుమానితులకు క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు తెమడ శాంపిల్స్ సేకరణ కార్యక్రమం జరిగింది. స్థానిక ముస్లిం మైనారిటీ కళాశాలలో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ విద్యార్థులచే విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం మండల వైద్యాధికారి రాందాస్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రక్త ప్రసరణ జరగని గోరు వెంట్రుకలకు తప్పించి శరీరంలోని అన్ని భాగాలకు సోకడంతోపాటు ఎక్కువగా ఊపిరితిత్తులకు క్షయ వ్యాధి సోకుతుందని, ఈ క్షయ వ్యాధి ఒక వ్యక్తి శరీరంలో స్వతహాగా పుట్టదని క్షయ వ్యాధితో ఉన్న వ్యక్తి దగ్గడం తుమ్మడం మాట్లాడడం బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం ద్వారా గాలిలో కలిసిన తుంపర్ల ద్వారా ఆరోగ్యవంతులకు ఈ క్షయ వ్యాధి సోకుతుందని, ఒక క్షయ వ్యాధిగ్రస్తుడు సగటున 15 మంది ఆరోగ్య వంతులకు ఈ టీబి వ్యాధిని అంటిస్తాడని కాబట్టి సమాజంలోని ప్రజలందరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని చర్చించుకొని ఈ వ్యాధిని అంతం చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రకాల వయసు వారికి వచ్చే ఈ వ్యాధి ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారికి పోషకాహార లోపం ఉన్నవారికి మురికివాడల్లో నివాసం ఉండే వారికి కలుషితమైన గాలిలో నివసిస్తున్న వారికి మరియు పనిచేస్తున్న వారికి పొగ త్రాగే వారికి గుట్కాలు తినేవారికి ఎక్కువ శాతం ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు ముఖ్యంగా 15 రోజులకు మించి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం చంకల్లో గజ్జల్లో మరియు మెడ చుట్టూతా గడ్డలు దగ్గినప్పుడు రక్తం పడటం ఆయాసం లాంటి లక్షణాలు ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించుకుని త్వరితగతిన మందులు వాడినట్లయితే మరణం సంభవించకుండా ఉంటుందని, ఇతరులకు ఈ వ్యాధి సోకకుండా అరికట్టవచ్చని తెలిపారు. అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు చేసి ఖరీదైన సురక్షితమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు కల్చర్ పరీక్ష చేసి ఆ వ్యాధిగ్రస్తుడికి ఏ రకమైన మందులు ఇస్తే తగ్గుతుందో కచ్చితంగా అవే మందులు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఇలాంటి సౌకర్యాలు అన్నీ కూడా కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే పూర్తి ఉచితంగా లభిస్తాయని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ ప్రసాద్ గోపాల్, ఎ ఎస్ ఎం లు సుజాత, అరుణ, ఎం ఎల్ ఎచ్ పి రేష్మా, ఎల్ టి రైజ్వాన్, ఎస్ టి ఎల్ ఏ వెంకటే్, ఆశా కార్యకర్తలు పావని, అన్నపూర్ణ, ఆయా పాఠశాలల స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో

### ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** పాత పాల్వంచలోని శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 10వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరుగుతాయని, రెండవరోజు మంగళవారం దేవాలయం ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశము, మండపారాధన, గరుడ వాహనము, ధ్వజారోహణము, గరుడ ముద్దా, అగ్ని ప్రతిష్ట, భోగానివేదన, మహిళలు పసుపు కొట్టుట వంటి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, నిర్వాహకులు కిలారి సుజాత, కోండం వెంకన్న, గంగుల చంద్రశేఖర్, ముళ్ళపూడి శ్రీకాంత్, విజయలక్ష్మి, సీతక్క, రాఘవమ్మ, లక్ష్మి, భవాని, జ్యోతి, సత్యవతి, మంగవేణి, జాహ్నవి, కృష్ణవేణి, కమల, రత్నమ్మ, సునీల్, జయ, వనమా రత్నం, మౌనిక, రామ, చంద్రకళ, రమాదేవి, కీర్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ఏన్కూరు మార్కెట్లో మిర్చి కొనుగోళ్లను పెంచాలి

### మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు



**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 11:** ఏన్కూరు వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోళ్ళను పెంచాలని మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు కోరారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ను ఆయన మంగళవారం సందర్శించారు. అనంతరం మార్కెట్లోని వ్యాపారస్తులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా ఖమ్మం మార్కెట్ కు మిర్చి భారీగా పోటెత్తడంతో స్థానికంగా వ్యాపారస్తులు కొనుగోళ్లను ఎక్కువగా జరిగేలా చూడాలని మార్కెట్ కార్యదర్శి బజారుకు ఆదేశించారు. మార్కెట్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. రైతులు సౌకర్యాలు కావాలంటే తక్షణమే తగు చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త టెక్నాలజీతో వే బ్రిడ్జి నిర్మా ణం, ప్రహరి గోడ, కాంపౌండ్ వాల్ తదితర సౌకర్యాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీఎంవో అలీమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంఓ నరేందర్, ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్, సూపర్వైజర్లు రామారావు, అనూష, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో

# సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

■ సింగరేణి భవన్‌లో నిర్వహించిన సీనియర్ అధికారులు








**కొత్తగూడెం ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పోలింగ్ సిబ్బంది మొదటి దశ

# ర్యాండమైజేషన్ పూర్తి- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

■ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 11:** జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో 577 గ్రామ పంచాయతీలు, 5266 వార్డుల పరిధిలో మొత్తం 5284 పోలింగ్ కేంద్రాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి, ఓ.పి.ఓ. లతో పోలింగ్ బృందాలను 20 శాతం బఫర్ తో కలిపి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 6349 మంది పోలింగ్ అధికారులు, 7898 ఓ.పి.ఓ. లను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జెడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. నాగ పద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# శభాష్ ఆదివాసీ హెల్ప్ లైన్ సెంటర్

## ప్రమాద బాధితునికి రూ.40 వేల ఆర్థిక సహాయం



**ఇల్లెందు టౌన్ ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** ఆదివాసీ హెల్ప్ లైన్ సెంటర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఇల్లందు వారి ఆధ్వర్యంలో బండ హర్ష వర్ధన్ ను పరామర్శించి మంగళవారం 40,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బండ హర్ష వర్ధన్ కు అందజేశారు. గత జనవరి నెలలో గణతంత్ర దినోత్సవం రోజున వేడుకలకు హాజరవ్వడానికి ఇల్లందు మండలం జగదాంబ గుంపు గ్రామం నుండి పాఠశాలకు హాజరయ్యే క్రమంలో రోడ్డు దాటుతున్న క్రమంలో లారీ ఢీకొని తీవ్రమైన ప్రమాదానికి గురై హస్పిటల్ లో చికిత్స పొందడం జరిగింది. రూ.12,00,000 ఖర్చు అయింది. ఈ ఘటన పట్ల ఆదివాసీ హెల్ప్ లైన్ సెంటర్ ఇల్లందు వారు స్పందించి హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో 40,000 రూపాయలు విరాళాలు సేకరించి బండ హర్షవర్ధన్ తల్లి దండ్రులకు వారి ఇంటి వద్ద ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హెల్ప్లైన్ వ్యవస్థాపకులు కబ్బాకుల రవి, ప్రధాన కార్యదర్శి కుంజ క్రిష్ణ, హెల్ప్లైన్ కార్యవర్గ సభ్యులు ఉండం నాగేందర్, కల్తీ రామ కృష్ణ, గలిగే రాంబాబు, మోకాళ్ళ మోహన్ రావు, కుంజ రవి కుమార్ గ్రామ పెద్దలు కుంజ సుగుణయ్య, కుంజ కోటేశ్వరరావు పాల్గొన్నారు. హర్షవర్ధన్ కొరకు విరాళాలు అందించిన ప్రతి ఒక్క దాతకి ఆదివాసీ హెల్ప్ సెంటర్ ఇల్లందు వారి తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి,నవభూమి,ఫిబ్రవరి11 :** కారేపల్లి మండలం వెంకిట్యాతండాలో గుండెపోటుతో మృతి చెందిన భూక్యా విజయ కుటుంబానికి ఆగ్రామ యువకులు మంగళవారం బియ్యం వితరణ చేశారు. మృతురాలి కుటుంబం నిరుపేదకుటుంబం కావటంతో యువకులు స్పందించి 50 కేజీల బియ్యంను అందజేశారు. వెంకిట్యాతండాలో పేద కుటుంబంలో ఏ సమస్య వచ్చినా మేమున్నామంటూ యువకులు ముందుకు వచ్చి అండగా నిలుస్తున్నారు. గ్రామంలో అనేక పేద కుటుంబాలకు చేయూతనందించి గ్రామస్థుల మన్ననలు పొందారు. బియ్యం వితరణలో గ్రామపెద్దలు గుగులోత్ భగవాన్‌లాల్, బానోత్ బాలునాయక్, గుగులోత్ బాబులాల్, బానోత్ భాస్కర్ నాయక్, మాలోత్ శోభన్ బాబు, జర్పుల జగన్‌నాయక్, ఇస్లావత్ కఅష్ణనాయక్, బానోత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ కుమార్ నాయక్, మోహన్, చంటి, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి కృష్ణారావుకు అరుదైన గుర్తింపు

## ఈ నెల 16న ఘన సత్కారం



**కామేపల్లి, నవభూమి, ఫిబ్రవరి 11 :** ప్రముఖ విద్యావేత్త, సంఘ సేవకుడు తాళ్లూరి పంచాక్షరయ్య 93వ, జన్మదినం సందర్భంగా 101 మంది కవి, పండితులకు ఈ నెల 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సారపాక లో తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్టు వారిచే సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.కామేపల్లి పీహెచ్ సి లో 104 ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణా రావు ఈ సత్కారానికి ఎంపిక కావడం జరిగింది.కొత్తపల్లి ఎంపిక రావడం తో వైద్యాధికారి డాక్టర్ ఎన్.చందన, సి హెచ్ ఓ సుధారాణి, సూపర్ వైజర్ రాధా కృష్ణ, హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సు పుష్పలత, ఫార్మాసిస్ట్ సిరాజ్, సిబ్బంది సుమిత్ర, 104 డ్రైవర్ ధనుంజ కృష్ణా రావుని అభినందించారు.

## బాలాజీ దేవాలయం ప్రధాన

# అర్చకుడిపై జరిగిన దాడి అత్యంత హేయమైనది

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్



**ములకలపల్లి ఫిబ్రవరి 11 నవభూమి:** మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడిపై జరిగిన దాడి అత్యంత హేయమని, రామరాజ్యం ముసుగులో రౌడీ మూకల దాడి తీవ్ర ఖండనీయమని సీనియర్ జర్నలిస్టు యండి.ఉస్మాన్ ఖాన్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని, ఆలయ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న రంగరాజన్ లౌకికవాది, ప్రజాస్వామ్యవాది, ఉన్నత విద్యావంతుడు, పరమత సహనం కలిగిన వ్యక్తి అని అన్నారు. అలాంటి వ్యక్తిపై మతోన్మాద మూకలు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై, మరెవరిపైనైనా ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మతం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొందరు మతోన్మాదులు ఎంత విద్వేషం వెళ్ళగక్కుతున్నా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం వల్లనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆరోపించారు.చిలుకూరు బాలాజీ ప్రధాన పూజారిపై జరిగిన దాడి అలాంటి ధైర్యమేనన్నారు. ఈ మీడియా సమావేశంలో జబ్బార్, షబ్బీర్, జమీర్, యాకూబ్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి ధరలు పెంచాల్సిందే

- క్వింటాకు రూ.25వేల పైన చెల్లించాలని డిమాండ్
- 17న తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 11:** మిర్చి ధరల క్షీణతపై రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తెగుళ్ల తీవ్రత, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ.25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా గిట్టుబాటు అవుతుందన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటాల్ రూ.23వేలు ధర ఉందని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో కలిసి నున్నా నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం మార్కెట్‌కు సోమవారం ఒక్కరోజే లక్ష బస్తాలకు పైగా మిర్చి అమ్మకానికి వచ్చిందన్నారు. జెండా పాట రూ.14వేలకు పైగా పలికినా అధిక భాగం మిర్చిని క్వింటాల్ రూ.13వేలలోపు ధరకే కొనుగోలు చేశారని తెలిపారు. పంట తెగుళ్ల బారిన పడటంతో నాణ్యత లేదనే పేరుతో క్వింటా రూ.6-8వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. పెట్టుబడులు కూడా పూడే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, జిల్లాలో ఇటీవల ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బాణోత్ ధర్మా ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేస్తే 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. దానిని ఖమ్మం మార్కెట్‌లో రూ.11వేలకు విక్రయించాడని, ధర బాగా తగ్గిందనే మనోవ్యథతో చేను దగ్గరకు వెళ్లి గుండెపోటుతో మరణించాడని వివరించారు. అంతకుముందు కూసుమంచిలో ఓ రైతు, రఘునాథపాలెం మండలం రేగులచలకకు చెందిన మాధవరావు, కోటపాడు రైతు భూపతిరావు ఇలా ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) బృందం మార్కెట్‌ను సందర్శించినప్పుడు రోజుండే ధర కన్నా రూ.వెయ్యి అదనంగా పెంచుతున్నారని తెలిపారు. ఆ తర్వాత మళ్లీ యథాస్థితేనని చెప్పారు.దీనిపై జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు నష్టపోకుండా చూడాలని, మద్దతు ధర చెల్లించాలని ఆదేశాలిచ్చినా ఉపయోగం లేదన్నారు. మిర్చి బోర్డు ఏర్పాటుకు డిమాండ్.. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకొచ్చి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని, ప్రయివేటు వ్యాపారులు సైతం మంచి రేటు పెడతారని చెప్పారు. రైతులు తిరుగుబాటు చేస్తే తప్ప ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో రైతులు ఆందోళనలతో మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా ఖమ్మం మార్కెట్లో మిర్చి కొనుగోళ్లు జరిపిన సందర్భాలు ఉన్నాయన్నారు. సుగంధ ద్రవ్యాల జాబితాలో ఉన్న మిర్చి బోర్డు ప్రస్తుతం కేరళలో ఉందని, మద్దతు ధర కోసం దానిని ఏపీ, తెలంగాణ సరిహద్దులో ఉన్న ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం నుంచి మిర్చి రైతులతో సమావేశాలు నిర్వహించి ఆందోళనలకు సమాయత్తం చేస్తామన్నారు. మిర్చి ధరలపై తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని, ఇప్పటికే వరికి అది కూడా సన్నాలకు మాత్రమే ఇస్తున్న బోనస్‌ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు. వరితో పాటు మిగిలిన ఆహార పంటలన్నింటికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక భావం సేవాభావాన్ని పెంపొందిస్తుంది

**కారేపల్లి,నవభూమి, ఫిబ్రవరి 11 :** అధ్యాత్మిక భావం సేవా భావాన్ని పెంపొందిస్తుందని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం కొత్తతండాలో అంజనేయస్వామి ఆలయ ప్రధమవార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఆయనకు గ్రామస్తులు భోనాలు, మంగళహారతులతో ఘనంగా స్వాగతం ఫలికారు. భోనాల ఊరేగింపులో మహిళలతో కలిసి పాల్గన్నారు. ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యుడ్కెన సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్ %-% అచ్చమ్మ దంపతుల ఆధ్వర్యంలో పూజాతంతును అర్చకులు సురేష్ శర్మ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు ఎమ్మెల్సీ తాతా మధు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తతండా గ్రామస్తులు ఐక్యంగా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌జిల్లా నాయకులు తోటకూరి పిచ్చయ్య, ముత్యాల వెంకటప్పారావు, సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చ్కెర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, మాజీ వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,



సోసైటీ డ్కెరక్టర్ అడ్డగోడ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు అడపా పుల్లారావు, చాగంటి కోటయ్య, మండెపూడి కోటి గ్రామపెద్దలు భూక్యా బాలాజీ, అజ్మీర శంకర్, బాదావత్ రాందాస్. తేజావత్ సంతు, బాదావత్ శ్రీను, మాలోత్ మోహన్ అజ్మీర సక్రు పాల్గొన్నారు.

# రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు నిర్వాసితుల ఇండ్ల సర్వే



**కారేపల్లి , నవభూమి ఫిబ్రవరి 11:** డోర్నకల్- భద్రాచలం రోడ్ వరకు డబ్లింగ్ రైల్వే స్పెషల్ ప్రాజెక్టు కోరకు భూ సేకరణ నిర్వహించగా దానికి సంబంధించి ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులు కొన్ని అభ్యంతరాలను ఉన్నతాధికారులకు పిర్యాదు చేసారు. దీనిపై రెవిన్యూ, రైల్వే అధికారులు మంగళవారం కారేపల్లి గ్రామంలో సర్వే నిర్వహించారు. భూమి మార్కెట్ రేటు, ఇంటి విలువకు బహిరంగ మార్కెట్ అనుసరించి పరిహారం అందేలా చూడాలని నిర్వాసితులు అధికారులను కోరారు. ఈ సర్వేలో ఆర్ఐ సామినేని నర్సింహరావు, రైల్వే జేఈ శ్రీకాంత్‌రెడ్డి, మండల సర్వేయర్ కిరణ్‌కుమార్, నిర్వాసితులు పాల్గొన్నారు.

# జే ఈ ఈ - మెయిన్స్‌లో అగ్రగామిగా నిలిచిన శ్రీచైతన్య విద్యార్థులు



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 11:** మంగళవారం ప్రకటించిన జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జె ఈ ఈ మెయిన్ జనవరి-2025 పరీక్షా ఫలితాలలో ఖమ్మం శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధిక సంఖ్యలో 10లోపు 100లోపు ర్యాంకులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విదానలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసె తులనాత్మక విద్యాప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్లు విద్యాబోధనను అందిస్తూ, నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంచుతూ వారి ప్రతిభను ఎప్పటికప్పుడు సమిక్షించడం వల్లనే తమ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సూనాయాసంగా సాధించగలిగారని తెలిపారు. విద్యార్థులకు ప్రతీ పరీక్షలో వచ్చిన మార్కులను, వారి ప్రగతిని నిరంతరం సమీక్షించడం వల్లనే ఈ విజయాలు సాధ్యపడ్డాయని తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ శ్రీవిద్య తెలిపారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్స్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టర్స్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి.హెచ్. చేతన్ మాథుర్, అకడమిక్ డీన్స్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, జె. జై కృష్ణ, ఎ.జి.యం.లు సి.హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు.

# రాఘవేంద్ర విద్యా సంస్థల ఆధ్వర్యంలో మోటివేషనల్ ప్రోగ్రాం

**జన్నారం, నవభూమి :-** పిల్లల్లో ఉన్న నైపుణ్యతను వెలుగు తీయడానికి మోటివేషనల్ నిర్వహిస్తున్నారు. జన్నారం మండలంలోని రాఘవేంద్ర విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో గురువారం మోటివేషనల్ సెమినార్ నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న నైపుణ్యతను మరియు పాజిటివ్ క్రియేటివిటీ ని వెలికితీయడానికి సుదీర్ సంద్ర కౌన్సిలర్ మరియు సైకాలజిస్ట్, రాజేందర్ బొల్ల మోటివేషనల్ స్పీకర్ వారి చేత మెగా సెమినార్ ను నిర్వహిస్తున్నామని తెలుపడానికి చాలా సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తప్పకుండా వచ్చి మీ పిల్లల డెవలప్మెంట్ పై ఎలా ప్రభావం పడుతుంది, దానిని తెలుసుకోవడానికి ఈ సెమినార్ చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క తల్లిదండ్రి తప్పకుండా రావాలని కోరారు.

# మొండి వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది





**జులురుపాడు,ఫిబ్రవరి 11(నవభూమి ప్రతినిధి):-**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పటిష్టమైన కార్యచరణ ప్రణాళికతో మూడు దశాబ్దాల క్రితం ప్రారంభించిన పోలియో రహిత భారతదేశం కోసం చేసిన కృషి సత్ఫలితాలను ఇచ్చింది. పోలియో వ్యాధి నివారించబడింది. అదే స్ఫూర్తితో క్షయ,కుష్ఠ వ్యాధులను పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో క్షయ నిర్మూలనకు 100 రోజుల కార్యక్రమం నిక్షయ్ షివిర్, కుష్ఠ వ్యాధి నివారణకు స్పర్శ కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కళా కారులు ద్వారా అవగాహన, వైద్య సిబ్బంది ద్వారా ప్రత్యేక అవగాహనా శిబిరాలు,వైద్య సేవలు అందిస్తున్నారు.పాఠశాలలు,కళాశాలలు,గురుకుల విద్యాలయాల లో విద్యార్థులకు,గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.మంగళ వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కొమ్ముగూడెం లో గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా క్షయ వ్యాధి నిర్మూలన అధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని అందులో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని వెల్లడించారు. కాబట్టి క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని కోరారు. వ్యాధి లక్షణాల గురించి వివరిస్తూ 15 రోజులకు మించి దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం,ఆయాసం,అలసట,తెమడ లో రక్తం పడటం,మెడ చుట్టూ సంకల్లో గజ్జల్లో గడ్డలు ప్రధాన లక్షణాలని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్నవారు వైద్యులను సంప్రదించాలని సూచించారు.గతంలో క్షయ వ్యాధికి మందుల వాడిన వారు వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు,60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా భారత సమాజం నుంచి క్షయను పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల 1000 రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. కుష్ఠ వ్యాధి పట్ల అవగాహన... స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ ఆరోగ్య అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పడమట నర్సాపురంలో గల ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాల లో మంగళ వారం కుష్ఠ వ్యాధి గురించి ప్రచారంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సి హెచ్ ఓ మాట్లాడుతూ చర్మంపై స్పర్శ కోల్పోయి,నొప్పి కలిగించని మచ్చలు వున్నట్లయితే కుష్ఠ గా అనుమానించాలని తక్షణమే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.కుష్ఠ పూర్తిగా నయమవుతుంది అని అన్నారు.ఆలస్యమైతే అంగ వైకల్యం సంభవిస్తుందని తెలిపారు.నివాస ప్రాంతాలలో,కుటుంబంలో వ్యాధి సోకిన వారి పట్ల వివక్షత చూపకుండా ప్రేమ కలిగి వుంటామని,వారికి సహాయం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లోహెల్త్ అసిస్టెంట్ కృష్ణ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

- రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఐదు చెక్ పోస్టుల ఏర్పాటు
- నిరంతరం పర్యవేక్షణ
- పోలీసు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో పోలీస్ కమిషనర్ సమావేశం





**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 11:** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. అదనపు డీసీపీలు నరేష్ కుమార్, ప్రసాద్ రావు తో కలిసి అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ అధికారి సాయినాథ్, భూగర్భ జల శాఖ అసిస్టెంట్ అధికారి రమేష్ ఇతర అధికారులతో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. మైనింగ్ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు.

జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం, అలాంటి ఉల్లంఘున మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు. ప్రదాన నిర్వాహకుల పేర్లను తప్పకుండా బయటకు తీసుకురావాలి. కం స్టేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వివరాలను ఆయన వెల్లడించారు..

చెక్ పోస్టుల వివరాలు .. కారేపల్లి- కోతా లింగాలా క్రాస్ రోడ్, ముదిగోండ -వల్లాబి, బోనకల్- వత్సవాయి, మధిర టౌన్- అత్కూర్ క్రాస్ రోడ్ సతుపల్లి టౌన్- గంగారామ్ రింగ్ సెంటర్ చెక్ పోస్టులలో మైనింగ్ స్టాఫ్ తో పాటు పోలీస్ సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు



